


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి



గురువారం 9 అక్టోబర్ 2025 6 పేజీలు


### వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన

# కేంద్ర బృందం

**- నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర బృందం పర్యటన**

**- పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలో సంభవించిన అధిక వర్షాల వలన జరిగిన నష్టాన్ని పరిశీలించేందుకు కేంద్ర అధికారుల బృందం సభ్యులు పీకే రాయ్ జాయింట్ సెక్రెటరీ హెూమ్ అఫైర్స్ నేతృత్వంలో మహేష్ కుమార్ డిప్యూటీ డైరెక్టర్ ఎక్స్పెండిచర్స్ సెంట్రల్ ఫైనాన్స్ డిపార్ట్మెంట్, శ్రీనివాసు బైరి మినిస్ట్రీ ఆఫ్ జలశక్తి ,శశి వర్ధన్ రెడ్డి నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (NRCS) ఇస్రో డిపార్ట్మెంట్ ఆఫ్ స్పేస్ హైదరాబాద్‌లు బుధవారం బిక్నూర్ మండల కేంద్రానికి చేరుకోగా జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ కేంద్ర బృందానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా (మిగతా 2లో)







## ఋణ పంపిణీ లక్ష్యాలను సాధించాలి

**- జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశంలో కలెక్టర్**

**- గైర్హాజరైన బ్యాంకర్ల తీరుపై అసహనం వ్యక్తం**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:** ఆయా రంగాలకు రుణాల పంపిణీలో నిర్దేశిత లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు బ్యాంకర్లు కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. పంట రుణాల పంపిణీకి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ త్రైమాసిక సమావేశం జరిగింది. ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించి కేటాయించిన లక్ష్యాలు, సాధించిన ప్రగతి, వచ్చే సీజన్‌లో రైతాంగానికి అందించాల్సిన పంట రుణాలు, రైస్ మిల్లర్లకు బ్యాంకు గ్యారంటీ తదితర అంశాలపై ఆయా బ్యాంకుల వారీగా కలెక్టర్ సమీక్షించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు గురించి ఆరా తీశారు. ఈ సమావేశానికి పలువురు బ్యాంకర్లు గైర్హాజరు కావడం పట్ల కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. కీలక సమావేశానికి బ్యాంకర్లు రానప్పుడు, సమావేశం నిర్వహించి ప్రయోజనం ఏమిటని సంబంధిత అధికారులను నిలదీశారు. గైర్హాజర్ అయిన బ్యాంకర్ల గురించి మినిట్స్ బుక్‌లో పొందుపరిచి (మిగతా 2లో)






## నేడే స్థానిక సంస్థల నోటిఫికేషన్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ నేడు విడుదల కానున్నది. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్లతో కల్పిస్తూ విడుదల చేసిన జీవో కోర్టులో విచారణలో ఉండగా దానికి సంబంధించిన వాదనలు బుధవారం జరిగాయి.కానీ కోర్టు ఎలాంటి తీర్పు ఇవ్వకుండా గురువారంకు వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో గతంలో విడుదల చేసిన ఎన్నికల షెడ్యూల్ ప్రకారం నేడు ఎన్నికల కమిషన్ స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేయనున్నది. ఈ నోటిఫికేషన్ ప్రకారం ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలు రెండు విడతలుగా ... 2లో గ్రామపంచాయతీ ఎన్నికలు మూడు విడతలుగా జరగనున్నాయి.



### స్థానిక సంస్థల ఎన్నికలకు

## పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**- పోలీస్ కమిషనర్ వెల్లడి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా , ప్రశాంతంగా నిర్వహించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, అధికారులను ఆదేశించారు. ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికల ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని సూచించారు. బుధవారం నాడు పోలీస్ కార్యాలయంలోని కమండ్ కంట్రోల్ హాల్‌లో పోలీస్ కమీషనర్ అధ్యక్షతన పోలీసు అధికారులతో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. 2లో

# వీడని ఉత్కంఠ!

**- బీసీ రిజర్వేషన్లపై కొనసాగిన విచారణ**

**-ఈరోజు మధ్యాహ్నానికి వాయిదా**

**సూర్య కామారెడ్డి టౌన్**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సవాల్‌గా తీసుకున్న స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌పై అనిశ్చితి నెలకొంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్తో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నోటిఫికేషన్ గురువారం విడుదల కావాల్సి ఉంది. అదే రోజు నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కావాల్సిన నేపథ్యంలో, హైకోర్టులో ఈ రిజర్వేషన్‌పై దాఖలైన పిటిషన్ విచారణ ఎన్నికల వేళలో రాజకీయ ఉత్కంఠను పెంచింది.నిన్నటి విచారణ అనంతరం కోర్టు ఈరోజు మధ్యాహ్నం వాదనలు కొనసాగించనున్నట్లు తెలిపింది. దీంతో ఎన్నికల ప్రక్రియ కొనసాగుతుందా లేదా అన్న అనుమానంతో నాయకుల్లో గందరగోళం నెలకొంది. ప్రభుత్వం న్యాయపరమైన పరిణామాలపై నిశితంగా నిఘా వేసి, తగిన చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నాయని సమాచారం.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం పార్టీని ఆదరించండి

## - సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ వెంకట్ రాములు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లా కేంద్రంలోని స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు 6 వెంకట్ రాములు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం పార్టీని ప్రజలు ఆదరించి సిపిఎం పార్టీ పోటీ చేసే అన్ని స్థానాల్లో గెలిపించాలని కోరారు. పార్టీ పోటీలో లేని దగ్గర లౌకికవాదులకు ప్రజాస్వామిక వాదులకు పోటీ చేసే ఇతర కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులకు మద్దతు ఉంటుందని తెలియజేశారు. అదేవిధంగా జిల్లావ్యాప్తంగా అవకాశం ఉన్నచోట్ల సర్పంచ్ స్థానాల్లో, ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాల్లో సిపిఎం పోటీ



ఉంటుందని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సిపిఎం ను ప్రజలు గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ జిల్లాలో పేద, మధ్యతరగతి ప్రజలకు, కార్మికులకు, రైతు కూలీలకు రైతులకు భూమి పట్టాలు ఇవ్వాలని, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించాలని , పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని, విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని అదేవిధంగా యువతకు ఉపాధి కల్పించాలని అనేక సమస్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించామని గుర్తు చేశారు. కావున స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం ని గెలిపించాల్సిన అవసరం పేద మధ్యతరగతి ప్రజానీకానికి, కార్మిక వర్గానికి, రైతాంగానికి ఉన్నదని అన్నారు. రాను ఎన్నికల్లో పోటీ చేసే స్థానాల్లో సిపిఎం పార్టీని గెలిపించడానికి కార్యకర్తలు సైతం గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ కార్యదర్శివర్గ సభ్యులు వెంకట్ గౌడ్ మోతిరం నాయక్ , కొత్త నరసింహులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రేణుక జిల్లా కమిటీ సభ్యులు ఖలీల్ రవీందర్ అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన న్యాయమూర్తి పై దాడిని ఖండించిన అంబేద్కర్ సంఘ నాయకులు

**సూర్య బాన్సువాడరూరల్**



సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై జరిగిన దాడిని బాన్సువాడ డివిజన్ ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకులు తీవ్రంగా ఖండించారు. బుధవారం బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సమావేశమైన సంఘ నాయకు లు,అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సంద ర్భంగా రాష్ట్ర ఉపాధ్య క్షులు బంగారు మైస య్య,డివిజన్ అధ్యక్షులు దేశాయిపేట్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ సనాత న ధర్మం పేరుతో మతోన్మాదులు రెచ్చి పోతూ,ఎస్సీ, ఎస్టీ,బీసీలు ఉన్నత పదవులు చేపట్టిన ఓర్చుకోలేక ఇలాంటి దాడులకు పాల్పడడం కడు విచారకర మన్నారు.ఇది రాజ్యాంగ విలువలకు విరుద్ధం అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశా రు.ఇలాంటి ఘటనలను సహిం చబో మన్నారు.దాడికి పాల్పడిన వ్యక్తిపై వెంటనే కేసు నమోదు చేసి, సుమోటోగా చర్య లు తీసుకుని రౌడీ షీట్ ఓపెన్ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం స్పందించాలన్నారు. కార్యక్రమం లో ముస్లిం మైనార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ ఏజాజ్, బాన్సువాడ ఏఎంసీ మాజీ చైర్మన్ నరసింహు లు,జిల్లా ఉపాధ్యక్షు లు గైని రవి,మాల మహానాడు నాయకులు మల్లూరు సాయిలు, రెడ్డి లక్ష్మీ శ్రీనివాస్ ,మాజీ సర్పంచులు కొత్తబాద్ సాయిలు, తడ్కోల్ రాజు,అంబేద్కర్ సంఘం అధ్యక్షులు న్యాలకంటి గంగాధర్, దొనకంటి వినోద్,నాయకులు నక్క విజయ్ కుమార్, డాక్టరు సాయిలు ,పరిమళసాయిలు,వాగుమారే మారుతి (ఆర్టీసీ), పోతరాజు సాయిలు, మామిడి భూమయ్య పాల్గొన్నారు.

## దసరా ఛాలెంజ్‌లో రెండవ స్థానం లో నిజామాబాద్ రీజియన్

**సూర్య ఇందూర్**



దసరా పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ దసరా పండుగ కాలం సెప్టెంబర్ 26 నుండి అక్టోబర్ 6 వరకు మొత్తం కాలంలో నిజామాబాద్ రీజియన్ స్థిరమైన ప్రగతిని కొనసాగించింది. షెడ్యూల్ సర్వీసెస్ కి అదనంగా 566 ప్రత్యేక బస్సులు నడిపి ప్రజలకు సౌకర్యం కల్పించింది. ఈ సందర్భంగా నిజామాబాద్ ప్రాంతం ఆదాయ పరంగా లక్ష్యాన్ని మించి సాధించింది.హెడ్ ఆఫీస్ స్థాయిలో టార్గెట్ రూ.18.00 కోట్లుగా నిర్ణయించగా, రూ.19.53 కోట్లు వసూలు చేసి మంచి ఫలితాల ను నమోదు చేసింది.అదే విధంగా నిజామాబాద్ ప్రాంతం టార్గెట్ రూ. 1.17 కోట్లు కాగా, రూ.1.19 కోట్లు సాధించడం విశేషం.దసరా పండుగ రోజుల్లో ప్రజల రద్దీని సమర్థవంతంగా ఎదుర్కొని, అదనపు సర్వీసులు నడపడం వల్ల ఈ విజయాన్ని సాధించినట్లు దసరా పండుగ సమయంలో కూడా అధిక వాహనాలు నడిపి ప్రజలకు సకాలంలో సేవలు అందించి నందుకు డ్రైవర్లు, కన్డక్టర్లు డిపో సిబ్బందికి ధన్యవాదాలు తెలుపుకుంటు టీజీఎస్ఆర్టీసీ రీజినల్ మేనేజర్ టి. జోస్నా , డిప్యూటీ రీజినల్ మేనేజర్ యస్.మధు సూదన్ , పి.ఓ టి.పద్మజ. A.O పరమాత్మ , డిప్యూటీ సూపరింటెండెంట్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రముంలో అధికార సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే భూపతి రెడ్డి ని పరామర్శించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ నిజామాబాద్ రూరల్ క్యాంపు కార్యాలయం లో పరామర్శించారు. గత నెల 29 న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి తల్లి లక్ష్మి నర్సమ్మ మృతి చెందిన విషయం తెలిసిందే. ఆమె మరణించిన విషయం తెలుసుకున్న బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ బుధవారం నగరంలోని బైపాస్ రోడ్డులో గల రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ని పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుకి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.రేకు ల పల్లి లక్ష్మీ నర్సమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రగాఢ సానుభూతి తెలిపి, అమ్మ లక్ష్మీ నర్సమ్మ ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని కోరా రు. ఆయన వెంట మాజీ ఎంపీపీ అనంత రెడ్డి,మాజీ సర్పంచ్ పద్మ రెడ్డి, బీజేపీ జిల్లా కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నక్క రాజేశ్వరి,బీజేపీ నాయకులు,బీజేపీ కార్యకర్తలు ఉన్నారు.

## బోధన్‌లో విద్యార్థి సంఘాల జేఏసీ ఏర్పాటు

**సూర్య బోధన్**



బోధన్ డివిజన్ పరిధిలోని విద్యారంగ సమస్యలపై సమిష్టిగా ఉద్యమించేందుకు విద్యార్థి సంఘాల నాయకులు సమావేశమై జేఏసీ (జాయింట్ యాక్షన్ కమిటీ)ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశం వి.ఆర్.టి.యు భవనంలో జరిగింది. జేఏసీ చైర్మన్‌గా డి.నాగరాజు (ఏఐఎస్‌బి), కన్వీనర్‌గా ఆర్.గౌతమ్ కుమార్ (పిడిఎస్‌యు) బాధ్యతలు స్వీకరించారు. కో కన్వీనర్లుగా సంజయ్ తల్లారే (బిడిఎస్‌ఎఫ్), మౌనిక (పిడిఎస్‌యు), ప్రశాంత్ (యుఎస్‌ఎఫ్‌ఐ) పని చేస్తారు. ప్రచార కార్యదర్శిగా మోసిన్ (ఏఐఎఫ్‌డిఎస్), కమిటీ సభ్యులుగా నజీర్, వినోద్, శ్రీకాంత్, సంతోష్, బాలరాజు, ప్రతాప్, రాజు, రాజేందర్, కిరణ్, సతీష్, మోహన్ తదితరులు నియమితులయ్యారు. పలు సంఘాల ప్రతినిధులు కమిటీ సభ్యులుగా ఉన్నారు. సభలో విద్యారంగంపై ఐదు కీలక తీర్మానాలు తీసుకున్నారు. ముఖ్యంగా మధుమలాంచ జూనియర్ కాలేజీకి పక్కా భవనం, సంక్షేమ హాస్టళ్లకు అద్దె బిల్లుల చెల్లింపు, పెండిరగ్ స్కాల ర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల, ప్రైవేట్ సంస్థల దోపిడీపై ఉద్యమాలు నిర్వహించాలని తీర్మానించారు.

## ఇద్దరు ఏఎస్సైలకు ఎస్సైలుగా ప్రమోషన్

**సూర్య ఇందూర్**





నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో ఇద్దరు ఏఎస్సైలు ఎస్సైలుగా ప్రమోషన్ పొందారు.ఈ సందర్భంగా వారిని పోలీసు కమిషనర్ సాయి చైతన్య అభినందించారు. నిజామామాద్ టౌన్-3 లో ఏఎస్సై గా విధులు నిర్వహిస్తున్న బి.ఈశ్వర్ ఎస్సైగా ప్రమోషన్ పొంది ఆదిలాబాద్ జిల్లా కు వెళ్లారు.రెంజల్ పీఎస్ లో ఏఎస్సై గా విధులు నిర్వహిస్తున్న గంగా ప్రసాద్ ఎస్సైగా ప్రమోషన్ పొంది ఆదిలాబాద్ జిల్లా కు వెళ్లారు.గత కొంతకాలంగా ప్రమోషన్ గురించి ఎదురు చూస్తున్నటువంటి ఏఎస్సైలకుఎస్సైలుగా ప్రమోషన్ రావడంతో సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారని,ఈ సందర్భంగా ప్రమోషన్ పొందినటువంటి ఏఎస్సైలకు పోలీస్ కమిషనర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మండలంలో పర్యటించిన కేంద్ర బృంద సభ్యులు

**సూర్య- బిక్కనూర్**



గత ఆగస్టు నెలలో మండలంలో కురిసిన అతి భారీ వర్షాలకు జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి బుధవారం కేంద్ర బృంద సభ్యులు మండలంలో పర్యటించారు. మొదటగా మండల కేంద్రంలోని దాసనమ్మకుంట, గిద్ద హరిజనవాడకు వెళ్లే రహదారిని, మండలంలోని అంతంపల్లి గ్రామ శివారులో భారీ వర్షాలకు నష్టపోయిన పంటలను వారు పరిశీలించి ఆయా శాఖల అధికారులతో నివేదిక తయారు చేయించారు. అతి భారీ వర్షానికి పెద్ద ఎత్తున ప్రధాన రహదారులు ధ్వంసమయాయని, విద్యుత్ శాఖకు తీవ్రంగా నష్టం జరిగిందని, రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారని నివేదికలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, కేంద్ర బృంద సభ్యులు డాక్టర్ పొన్ను స్వామి, వినోద్ కుమార్, అభిషేక్ కుమార్, జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, ఎమ్మార్వో సునీతా దేవి, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, మండలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు

## చిన్నారులకు సరైన సమయంలో టీకాలను అందించాలి

**సూర్య- బిక్కనూర్**



చిన్నారులకు అందించే టీకాలను సరైన సమయంలో అందించేలా ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకోవాలని, వైద్యురాలు దివ్య సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక ఆరోగ్య ఉప కేంద్రంలో వ్యాక్సియేషన్ ప్రక్రియను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులకు అందించే టీకాల విషయంలో తల్లిదండ్రులకు ఖచ్చితమైన సమాచారాన్ని అందించాలని, టీకాల విషయంలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, సూపర్వైజర్ రాజమణి, ఏఎన్ఎం శ్యామల, ఆశా కార్యకర్తలు ఉన్నారు

## సుప్రీంకోర్టు న్యాయవాదిపై దాడి హేయమైన చర్య

**సూర్య- బిక్కనూర్**



సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయ్ పై జరిగిన దాడి హేయమైన చర్య అని మండలంలోని తిప్పాపూర్ దళిత సంఘ నాయకులు ఆరోపించారు. న్యాయమూర్తిపై దాడిని నిరసిస్తూ బుధవారం గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేసిన న్యాయవాదిపై దేశద్రోహం కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## మంజీరాలో దూకిన వ్యక్తిని కాపాడిన పోలీసులు

**సూర్య బాన్సువాడ.**



కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం శివారులోని మంజీరా నదిలో బుధవారం మధ్యాహ్నం చోటు చేసుకున్న ఘటనలోబాన్సువాడ పోలీసులు చాకచక్యంగా స్పందించి ఓవ్యక్తి ప్రాణాలను కాపాడారు. మద్నూర్ మండలం షేకాపూర్ గ్రా మానికి చెందిన రఘునాథ్ ఇంట్లో తరచూ జరిగే గొడవల కారణంగా మనస్థాపానికి గురై మంజీరా నది లో దూకి ఆత్మ హత్యాయత్నం చేశాడు.ఈ ఘటనను గమనించి న స్థానికులు వెంటనే 100 నెంబర్‌కు సమాచారం అందించారు.సూచన అందుకున్న బాన్సువాడ పోలీసులు మంజీరా నది వద్దకు చేరుకుని నీటిలో మునిగిపో తున్న రఘునాథ్ ను ధైర్యంగానీటిలోకి దిగిరక్షించి,ఒడ్డుకు చేర్చారు. అనంత రం ఆయన్ని బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యపరీక్షలు నిర్వహించారు. రఘునాథ్ ఆరోగ్యం క్షేమంగా ఉందని వైద్యులు తెలిపారు. రఘు నాథ్‌ను కుటుంబసభ్యుల సంరక్షణలో అప్పగించారు.ఈ రక్షణ కార్యక్ర మంలో చురుకుగా వ్యవహరించిన బాన్సువాడ కానిస్టేబుళ్లు,హోంగార్డులు శంకర్, పవన్, సతీష్, ఆనంద్లను స్థానికులు, రఘునాథ్కుటుంబసభ్యులు హృదయపూర్వకంగాఅభినందించారు.ప్రజలు సమాచార మిచ్చిన వెంటనే స్పందించి ప్రాణాన్ని కాపాడిన బాన్సువాడ పోలీసుల సేవా భావం ప్రశంసనీయమని పలువురు అభిప్రాయ పడ్డారు.

# అస్త వ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ

## - పట్టించుకోని మున్సిపల్ అధికారులు - భారీ వర్షాలతో రోడ్లన్నీ కాలువలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం గా మారింది. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా రోడ్లు డ్రైనేజీలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. మున్సిపల్ పరిధిలో డ్రైనేజీ వ్యవస్థ ను మున్సిపల్ అధికారులు పట్టించుకున్న పాపా న పోలేదు. డ్రైనేజీ వ్యవస్థ ఇసుక మేటలు వేసింది. కాలువలు కనిపించకుండా కాలువల్లో ఇసుక నిండిపోయింది.కామారెడ్డి మున్సిపల్ డ్రైనేజీ వ్యవస్థ అద్వాన్నంగా తయారైంది. పూర్తిగా మురికి కాలువలు ఇసుకతో నిండిపోయాయి. డ్రైనేజీ వ్యవస్థలో నీరు పారడం లేదు. ఇసుక మేటలు వేసి చెత్త చెదారంతో మురికి కాలువలు నిండిపోయాయి.మురికి కాలువలు కనపడకుండా ఇసుక మేటలు వేసాయి. మురికి కాలువలు పూర్తిగా చెత్తా చెదారంతో



కూరుకు పోయాయి.పూర్తిగా మురికి కాలువలు కనిపించడం లేదు. కాలువలు చెత్తతో నిండిపోవ డంతో మురికి నీరు రోడ్లపై ప్రవహిస్తున్నాయి. పారిశుద్ధ్య అధికారులు మున్సిపల్ అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నా రు. కనీసం మున్సిపల్ అధికారులు వాటి చూసిన పాపన్న పోలేదనే విమర్శలు వస్తున్నాయి. డ్రైనేజీ లలో మురికి నీరు పారడంలేదు. పిచ్చి మొక్కలు, ఇసుక, చెత్తాచెదా రంతో కాలువలు నిండిపోయాయి.మురికి నీరు రోడ్లపై ప్రవహిస్తున్నాయి.ఇసుక తో నిండి ఉండడంతో రోడ్లపై మురికి పారుతున్నా కనీసం అధికారులు వాటి చూసిన పాపన్న పోలేదనీ తీవ్ర విమర్శలు వస్తున్నాయి.డ్రైనేజీలలో నీరు పారడం లేదు. ఇసుక మెటలు వేసి నిండుగా ఉన్నాయి. కామారెడ్డి పట్టణంలో మున్సిపల్ పాలకవర్గం లేకపోవడంతో అధికారుల ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఫిర్యాదులు చేసిన మురికి నీరు, రోడ్ల రిపేరు, విద్యుత్ సరఫరా పట్టించు కోవడంలేదని విమర్శలు ఉన్నాయి. సంబంధిత శాఖ అధికారులు కనీసం సమయపాలన పాటించకుండా తమ విధులు నిర్వర్తించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. అడిగేవారు లేరు అన్నట్లుగా కమిషనర్ మాటలు వినకుండా ఇష్టరాజ్యాం గా వ్యవహరిస్తున్న తీరు కామారెడ్డి ప్రజలను అనేక రకాలుగా కష్టాలపాలు చేస్తుంది. అధికారులు డ్రైనేజీని పరిశీలిం చకపోవ డంతో మురికి నీటితో పట్టణవాసులు తీవ్ర అనారోగ్యం పాలవుతున్న పరిస్థితి ఏర్పడింది. దీనిపై కామారెడ్డి మున్సిపల్ అధికారులు స్పంది ంచకపోవడం తో పాటు కలెక్టర్ ముందు వినయం



గా తమ విధులను సక్రమంగా నిర్వహి స్తున్నా మని గొప్ప లు చెప్పుకుంటు న్నారు. క్షేత్రస్థాయి లో వార్డుల వారీగా ఎక్కడి చెత్త తో పాటు అక్కడే ఉన్న పరిస్థితి ఏర్పడింది. కనీసం ఏ వార్డు ఎక్క డుందో కమిషనర్ రాజేందర్ రెడ్డి కి తెలియడం లేదు. మున్సిపల్ అధికారులు సిబ్బంది,తూతు మంత్రంగా తమ విధులను నిర్వర్తిస్తూ కాలం వెల్లదీస్తున్నారు. స్కూల్ ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ తీరును ఈ ఫోటోలే నిదర్శనమని వీటిని దృష్టిలో పెట్టుకొని సంబంధిత అధికారులు స్పందించాలని పలువురు కోరుతున్నారు.

## జి.జి.కళాశాలలో సి.జే.ఐ.దాడిపై నిరసన

**సూర్య ఇందూర్**




సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయి మీద జరిగిన దాడిపై బుధవారం నల్ల బ్యాడ్జి ధరించి నిజామాబాద్ గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో ని ఉద్యోగ,ఉపాధ్యాయ, విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు.గవాయ్ పై కిశోర్ రాకేష్ అనే సీనియర్ న్యాయవాది దాడి జరపడం దారుణం అని,ఒక అత్యున్నత హోదాలో ఉన్న సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి మీద దాడి అంటే ఈ దేశ రాజ్యాంగానికే మాయని మచ్చగా భావించవచ్చని అన్నారు. ఇలాంటి దాడులను దేశవ్యాప్తంగా, ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని, ఇటువంటి చర్యలు పునరావృత్తం కాకుండా ఉండాలంటే పౌర సమాజం నిరసనల ద్వారా చైతన్యం చేయాల్సిన బాధ్యత ప్రజలందరి పైన ఉందన్నా రు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్ మోహన్ రెడ్డి, వైస్ ప్రిన్సిపా ల్ డాక్టర్ ఎస్.రంగరత్నం, పి.ఆర్వో.దండు స్వామి, భరత్ రాజ్,రాజేష్, నహేదబేగం,రంజిత, వినయ్ కుమార్, రామస్వామి,రాహుల్, రామకృష్ణ, బాలామణి, వెంకటేష్ గౌడ్,ఏ.వో.రామ్ కిషన్,సూపరిండెంట్ ఉదయ భాస్కర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్మా అధ్యక్షుడిగా పాలపల్లి సుందర్, ప్రధాన కార్యదర్శిగా అనుముల క్రాంతి ఎన్నిక

**సూర్య ఇందూర్**




తెలంగాణప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రయివేట్ పాఠశాలల యాజమాన్య సంఘం (ట్రస్మా) నూతన అధ్యక్ష, ప్రధాన కార్యద ర్శులను ఎన్నుకున్నారు. ఆర్మూర్ శ్రీ భాషిత పాఠశాలకు చెందిన పోలపల్లి సుందర్,జిల్లా ప్రధాన కార్యదర్శిగా నిజామాబాద్ ఆర్కెడ్ పాఠశాల కు చెందిన అనుముల క్రాంతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికా రిగా రాష్ట్ర కోశాధికారి రాఘవేందర్ రెడ్డి,పరిశీలకులుగా వేదం శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మాట్లాడు తూ.. త్వరలోనే మిగిలిన పదవులను భర్తీ చేస్తామని తెలిపారు.ప్రయివేట్ పాఠశాలల అభివృద్ధికి కృషిచేస్తామని, యాజమాన్యాల సమస్యలపై పోరాడుతామని తెలిపారు.

## డాక్టరేట్ పట్టా అందుకున్న గూగులోత్ అంజనీ బాయి


**సూర్య నస్రుల్లాబాద్**



నసురుల్లాబాద్ మండలం అంకోల్ తండాకు చెందిన గూగులోత్ వసంత్ రావు,అంబికల కూతురు గూగులోత్ అంజనీబాయి డాక్టరేట్ పట్టా అందుకు న్నారు. హైదరాబాద్‌లోని కేంద్రీయ విశ్వ విద్యాలయంలో ఆమె పీహెచ్.డీ పూర్తి చేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన పట్టాభిషేక కార్య క్రమంలో రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ,విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స లర్ బీజే రావు చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా స్వీకరించారు.తెలుగు విభాగంలో "సింగరేణి కథ సాహిత్యం, కార్మిక జీవన చిత్రణ" అనే అంశంపై పరిశోధన పూర్తి చేసినట్లు అంజనీ బాయి తెలిపా రు.ప్రస్తుతం ఆమె బాన్సువాడ మండలంలోని బోర్లం మైనారిటీ గురుకుల విద్యాలయంలో జూని యర్ లెక్చరర్‌గా విధులు నిర్వహి స్తున్నారు.ఈ విజయానికి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, సహచరులు, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## టిడిపిలో చేరిన వివిధ పార్టీ నాయకులు

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని ఎక్కపల్లి గ్రామానికి చెందిన పలు పార్టీల నాయకులు బుధవారం తెలుగుదేశం పార్టీలో చేరడంతో వారికి టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు భీమ్రావు తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.గ్రామానికి చెందిన రాములు,సాయిలు,బాలయ్య,రాములు, పోచయ్య,ఎల్లయ్య,చిన్న సాయన్న,శంకర్, ఆర్.సాయన్న టిడిపిలో చేరారని మండల అధ్యక్షుడు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండ ల నాయకులు బండారి వెంకటరెడ్డి,విశ్వేశ్వర్ శర్మ,కృష్ణ,తిరుపతి, జగ్గయ్య నాయక్,కిషన్,సాయిలు,నంద్యా నాయక్, రాములు,పాల్గొన్నారు.

## అంబులెన్స్ లో ప్రసవించిన మహిళ

**సూర్య,బీర్కూర్**



బీర్కూరు గ్రామానికి చెందిన సాప్తే విజయలక్ష్మి అను మహిళకు పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ కు ఫోన్ చేయడంతో హుటాహుటిన బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యం లోని కొల్లూరు గ్రామంలో బాధిత మహిళకు పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో అంబులెన్స్ సిబ్బంది స్పందించి డెలివరీ చేయడం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు. తల్లి, బిడ్డలు క్షేమంగా ఉన్నట్టు తెలిపారు. అంబులెన్స్ సిబ్బంది రవి, సతీష్ కు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం మహిళను, బిడ్డను మాత శిశు సంరక్షణ కేంద్రానికి తరలించారు.

## ఆర్థిక సహాయం అందజేసిన చిన్ననాటి మిత్రులు

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలం పోల్కంపేట్ గ్రామానికి చెందిన మేదరి లక్ష్మి గత కొంత కాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధ పడుతూ మంగళవారం రాత్రి మరణించింది.మృతిని కుమారుడు మేదరి అనిల్ చిన్ననాటి మిత్రులు ఆర్థిక సహాయంగా 3800/-రూపాయ లు అందజేశారు.కష్ట కాలంలో ఉన్న కుటుంబానికి ఆర్థిక సహాయం అంద చేసిన చిన్ననాటి మిత్రులను గ్రామస్తులు అభినందించా రు.ఈ కార్యక్రమం లో మోహిద్, రాముగౌడ్,శ్రావణ్,రాజు, శ్రీనివాస్, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా డయాబెటిక్ క్యాంప్ నిర్వహణ

**సూర్య,బీర్కూర్**



బీర్కూరు మండల కేంద్రంలో గురు వారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిక్ కేంద్రాన్ని ప్రారంభించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సీతలే రమేష్ మాట్లాడుతూ గవర్నర్ లయన్ అమ ర్నాథ్ గారి ఆదేశాల మేరకు లైన్ స్టిక్ 100 రోజుల పూర్తి చేసుకున్న సందర్భంగా మెగా క్యాంపు నిర్వహించామని ఆయన తెలిపారు. ఆయన వెంట కోశాధికారి గాలయ్య, జోన్ చైర్మన్ కొత్తూరు సంతోష్, సీనియర్ లయన్ మేకల విట్టల్,రషీద్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున అప్పా కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యేలు

**సూర్య నిజాంసాగర్**



బిచ్కుంద మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లికార్జున్ అప్పా శెట్కార్ కు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు లు బుధవారం నివాళులు అర్పించారు. మల్లికార్జున అప్పా శెట్కార్ నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యేలు మల్లికార్జున్ అప్పా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనారోగ్యంతో బాధపడుతున్న మల్లికార్జున్ అప్పా సతీమణిని పరామర్శించి,ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని శోకార్థులైన కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఖుర్దు బ్రిడ్జిని పరిశీలించిన కేంద్ర బృందం

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని లింగంపల్లి ఖుర్దు బ్రిడ్జిని బుధవారం కేంద్ర బృంద ం సభ్యులు పీకే రాయ్ జాయింట్ సెక్రెటరీ హోమ్ అఫైర్స్ నేతృత్వంలో బ్రిడ్జిని సందర్శించారు. వీరితోపాటు మహేష్ కుమార్ డిప్యూటీ డైరెక్టర్ ఎక్స్పెండిచర్ సెంట్రల్ ఫైనాన్స్ డిపార్ట్మెంట్, శ్రీనివాస్ డైరీ మినిస్ట్రీ ఆఫ్ జలశక్తి, శశివర్ధన్ రెడ్డి నేషనల్ రిమోట్ ఫెన్సింగ్ సెంటర్ ఇస్రో డిపార్ట్మె ంట్ ఆఫ్ స్పేస్ హైదరాబాద్ లు పరిశీలించారు.మొన్న కురిసిన అధి క వర్షాలతో దెబ్బతిన్న లింగంపల్లి ఖుర్దు బ్రిడ్జిని పరిశీలించి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను వరద నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు.వీరి వెంట కలెక్టర్ రెవెన్యూ విక్టర్,ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి,శిక్షణ డిప్యూ టీ కలెక్టర్ రవితేజ, సిఈ శ్రీనివాస్,ఆర్ అండ్ బి మోహన్, వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి,స్థానిక ఎంపీడీ వో నరేష్,తహసిల్దార్ సురేష్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్,విద్యుత్ శాఖ, పంచా యతీ ఇంజనీరింగ్,ఆర్డబ్ల్యూఎస్, అధికారులు పాల్గొన్నారు.



# తెలంగాణకు కెసిఆర్ ఏ శ్రీరామరక్ష

**- ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి**

**సూర్య వేల్పూర్**

తెలంగాణ రాష్ట్రానికి ఎప్పటికైనా కేసీఆర్ శ్రీరామరక్ష అని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. వేల్పూర్ మండల కేంద్రంలోని బి ఆర్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఇందిరమ్మ కాలనీలో కాంగ్రెస్ బాకీ కార్డును ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలలు గడిచిన ఇచ్చిన హామీలను ఇప్పటివరకు నెరవేర్చకుండా బాకీ పడ్డ హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఎన్నికలవేళ ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి కూడా అమలుపరచలేదని దుయ్యబట్టారు. ఎన్నికలైన వంద రోజుల్లోపు మహిళలకు 2500 రూపాయలు, తులం బంగారం, 4000 రూపాయల పింఛన్, ఆడపిల్లలకు స్కూటీలు, ఇలా చెప్పుకుంటూ పోతే ఇచ్చిన హామీలు తుంగలో తొక్కారని దుయ్యబట్టారు. బాకీ కార్డులు పంపిణీ చేస్తున్న సమయంలో సీఎం రేవంత్ రెడ్డి బాకీ




పడ్డ మహిళలకు ఒక్కరికి 2500 చొప్పున 22 నెలలకు 50 వేల రూపాయ లు బాకీ పడ్డారని గుర్తు చేశారు. అదేవిధంగా బీడీ పెన్షన్లకు వృద్యాప పింఛన్లు కూడా పెంపుద ల చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి మాటలు నీటి మూటలు అయ్యాయని అన్నారు. బాకీ కార్డులు పంపిణీ చేస్తున్న సమయంలో వృద్దులు మహిళ లు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తప్పు చేశామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాల ని అట్టి పనులను టిఆర్ఎస్ పార్టీ బాకీ కార్డు ద్వారా తెలియజేయడం జరుగుతుందని దానిని ఇప్పుడు వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నిలదీయ డానికి ఉపయోగపడుతు ందని చెప్తున్నారు అని అన్నారు. ఎన్నికల వేల కాంగ్రెస్ పార్టీ ఎన్నో పథకాలను ప్రవేశపెడతారని ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకొని గద్దెనెక్కిన సీఎం రేవంత్ రెడ్డి పాలన ప్రజలకు అర్థమయిపోయిందని ఏది పాలు ఏది నీళ్లు అనే విషయం మహిళలకు అర్థమయిపోయి ందని ఏదో 10 సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉందని కాంగ్రెస్ పార్టీకి ఈసారి ఓటు వేసి చూద్దామని అనుకున్న పాపానికి తెలంగాణను తుంగలో తొక్కుతూ ప్రజలను మభ్యపెడుతూ కాంగ్రెస్ పార్టీ ఉందని అన్నారు. మహిళలు ప్రజలు జరిగే విషయాలను గమనిస్తున్నారని ఈ స్థానిక ఎన్నికలు నుండే కాంగ్రెస్ పతనం ప్రారంభమవుతుందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ప్రతాప్, మండల అధ్యక్షులు జైడి నాగాదర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రేగుళ్ల రాములు, మాజీ ఉపసర్పంచ్ పిట్ల సత్యం, ఎంపిటిసి సుంకరి రాము, బాల్కొండ నియోజకవర్గ టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే

**సూర్య నిజాంసాగర్**

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలందరూ గెలుపే లక్ష్యంగా పనిచేసి పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని సత్తా చాటాలని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే అన్నారు. జుక్కల్ నియోజకవర్గంలోని పిట్లం మండల కేంద్రంలో బుధవారం బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న జుక్కల్ మాజీ శాసనసభ్యులు హన్మంత్ షిండే మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీ నిలబెట్టిన అభ్యర్థుల విజయానికి కష్టపడి పనిచేయాలన్నారు. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో అన్ని స్థానాల్లో గెలిపించేందు



కు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా కార్యకర్తల మధ్య సమన్వయం లేకపోతే అంతర్గతంగా చర్చించుకుని సమస్యను పరిష్కరించుకోవాలని కార్యకర్తలకు సూచించారు. పార్టీలో నూతనంగా ఎవరైనా చేరితే వారిని కలుపుకొని వెళ్లాలన్నారు. గ్రామాల్లో కార్యకర్తలు అందరూ కూర్చొని కలిసికట్టుగా గెలిచే సత్తా ఉన్న అభ్యర్థులను ఎంపిక చేసి అభ్యర్థుల తరఫున ప్రచారం చేసి వారి విజయానికి కృషి చేయాలన్నారు. పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నాగమడుగు మత్తడి పనులు ముందుకు సాగడం లేదన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మాజీ జెడ్పి చైర్మన్ దపేదార్ రాజు, నియోజకవర్గంలోని 8 మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు అన్నారం వెంకట్రాంరెడ్డి, దుర్గారెడ్డి, శ్రీనివాసరెడ్డి, విజయ్ కుమార్, మోహన్ రెడ్డి, రమేష్, నరసింహారెడ్డి, సాదుల సత్యనారాయణ, మనోహర్, లక్ష్మణ్, లతోపాటు జుక్కల్ నియోజకవర్గం లోని అన్ని మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలు రాజీనామా చేయాలి

**- బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కూలచారి**

**సూర్య ఇందూర్**




నిజామాబాద్ నగరం లోని మాధవనగర్ రైల్వే బ్రిడ్జ్ దగ్గర బీజేపీ ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లాఅధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి మాట్లాడుతూ...జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలు రాజీనామాచేయాలని డిమాండ్ చేశారు. ఇందూరు జిల్లా కు ముఖ ద్వారంగా ఉండాల్సిన రైల్వే పనులు కేంద్రం రూ. 93 కోట్లు విడుదల చేసి పనులు ప్రారంభించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ. 10కోట్లు రూపాయలు విడుదల చేయక పనులు ఆపేసిందని విమర్శించారు. రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి కల్లు బట్టీలు,ఇటుక బట్టీల వద్ద వసూలు మీద ఉన్న శ్రద్ధ అభివృద్ధి మీద లేదని విమర్శించారు. జిల్లా కుమంత్రి కానీ మంత్రి సుదర్శన్ రెడ్డికి ఈ రోడ్ కనపడుతలేదని ప్రశ్నించారు. జిల్లా ప్రజల మీద ఎందుకు అంత కోపమని,రోడ్ మీద నుంచిపోవాలంటే నే ప్రజలు జంకుతున్నారు. పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు అభివృద్ధి మీద శ్రద్ధ లేదా అని ప్రశ్నించారు. వెంటనే మీరందరు రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం మొరం పోసి దినేష్ కులాచారిగుంతలను పుడ్చారు.

## కలసికట్టుగా పని చేద్దాం పార్టీ అభ్యర్థులను గెలిపిద్దాం

**- మాజీ జెడ్పి చైర్మన్ రాజు**

**సూర్య నిజాంసాగర్**



త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరం కలిసి కలిసికట్టుగా పని చేసి పార్టీ అభ్యర్థులను గెలిపిద్దామని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ దఫెధార్ రాజు అన్నారు. బుధవారం జుక్కల్ నియోజకవర్గంలోని పిట్లం మండల కేంద్రంలో జరిగిన బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. కార్యకర్తలం అందరం కలిసికట్టుగా పనిచేసినప్పుడే పార్టీ నిలబెట్టిన అభ్యర్థులను గెలిపించుకుంటామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆశావాహులు ఎక్కువమంది ఉంటారని వారిలో నుండి గెలిచే సత్తా ఉన్నా అభ్యర్థులను కార్యకర్తల సమక్షంలో ఎన్నుకొని సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్ పి టి సి లుగా పోటీ చేసిన పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. పోటీ చేసేందుకు ఆశించి అవకాశం రాని అభ్యర్థులు అధైర్య పడవద్దని పార్టీ వారి కోసం అవకాశాలు కల్పిస్తుందన్నారు. పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే, సీనియర్ నాయకులు అన్నారం వెంకటరామిరెడ్డి, నిజాంసాగర్ మాజీ ఎంపీపీ పట్లోళ్ల జ్యోతి దుర్గారెడ్డి, పిట్లం మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, లతోపాటు నియోజకవర్గంలోని 8 మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్య మాక్లూర్**



మండలంలోని అమ్రాద్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణ రెడ్డి ఆదేశాల మేరకు విండో ఛైర్మెన్ శ్రీనివాస్ గౌడ్ బుధవారం ప్రారంబించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మురళి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీలకు గురుకుల విద్యార్థిని భవిత

**సూర్య మాక్లూర్**

మండలంలోని మహాత్మా జ్యోతిభాపులే గురుకుల బాలికల పాఠశాల విద్యార్థిని ఏ.భవిత అండర్ -19 కబడ్డీ పోటీలకు ఎంపికైంది. ఈ నెల 10,11,12 తేదీల్లో (కోములవంచ) మహబూబాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు మా విద్యార్థిని ఎంపికవ్వడం ఆనందంగా ఉందని ప్రిన్సిపాల్ స్వప్న అన్నారు.

## నాగిరెడ్డిపేటలో పర్యటించిన కేంద్ర బృందం

**- పోచారం ప్రాజెక్టును, నీట మునిగి నష్టపోయిన పంటలను పరిశీలించిన కేంద్ర బృందం**

**సూర్య, నాగిరెడ్డి పేట్,**



నాగిరెడ్డిపేట మండలంలో కేంద్ర బృందం అధికారులు బుధవారం నాడు పర్యటించారు. పోచారం ప్రాజెక్టుతో పాటు మండలంలో భారీ వర్షాల కారణంగా, మంజీరా నది వరదలతో నష్టపోయిన పంటలను కేంద్ర బృందం పరిశీలించారు. ఇంటర్ మినిస్ట్రీయల్ సెంట్రల్ టీం, మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ జాయింట్ సెక్రేటరీ పీ. కే.రాయ్ ఆధ్వర్యంలో కేంద్ర బృందం పోచారం ప్రాజెక్టును, మండలంలో నష్టపోయిన పంటలను, పరిశీలించారు. భారీ వర్షాలతో పోచారం ప్రాజెక్టుకు భారీ వరద నీరు వచ్చి ప్రాజెక్టు కట్ట వద్ద మట్టి కోతకు గురై గుంత ఏర్పడటంతో, ప్రాజెక్టు వద్ద ఏర్పడిన గుంతకు అధికారులు వెంటనే జరిపిన మరమ్మత్తు పనులు జరపగా కేంద్ర బృందం అధికారులు ప్రాజెక్టును పరిశీలించారు. పోచారం ప్రాజెక్టు వివరాలను నీటిపారుదల శాఖ అధికారులతో కేంద్ర బృందం అధికారులు తెలుసుకున్నారు. నాగిరెడ్డిపేట్ మండల కేంద్రం సమీపంలో మంజీరా నీటితో పంటలు మునిగి నష్టపోయిన పంటలను కేంద్ర బృందం అధికారులు పరిశీలించారు. మండలంలో నష్టపోయిన పంటల వివరాలను అధికారులు కేంద్ర బృంధంకు వివరించారు. కేంద్ర బృంధం వెంట జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్, జిల్లా నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్,ఈఈ మల్లేశం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి, ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి, ఇరిగేషన్ డీఈ వెంకటేశ్వర్లు,ఏడీఏ సుధా మాధురి, తహసీల్దార్ శ్రీనివాస్ రావు, ఎంపీడీవో లలిత కుమారి, ఎంపీవో ప్రభాకర్ చారి, ఏవో సాయికిరణ్, ఇరిగేషన్ ఏఈ అక్షయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## చిన్నారులకు సరైన సమయంలో టీకాలను అందించాలి

**సూర్య- బిక్కనూర్**

చిన్నారులకు అందించే టీకాలను సరైన సమయంలో అందించేలా ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకోవాలని, వైద్యురాలు దివ్య సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక ఆరోగ్య ఉప కేంద్రంలో వ్యాక్సియేషన్ ప్రక్రియను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులకు అందించే టీకాల విషయంలో తల్లిదండ్రు లకు ఖచ్చితమైన సమాచారాన్ని అందించాలని, టీకాల విషయంలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, సూపర్వైజర్ రాజమణి, ఏఎన్ఎం శ్యామల, ఆశా కార్యకర్తలు ఉన్నారు

## సుప్రీంకోర్టు న్యాయవాదిపై దాడి హేయమైన చర్య

**సూర్య- బిక్కనూర్**

సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయ్ పై జరిగిన దాడి హేయమైన చర్య అని మండలంలోని తిప్పాపూర్ దళిత సంఘ నాయకులు ఆరోపించారు. న్యాయమూర్తిపై దాడిని నిరసిస్తూ బుధవారం గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేసిన న్యాయవాదిపై దేశద్రోహం కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి నియోజకవర్గంలో కేంద్ర బృందం పర్యటన

**- కొట్టుకుపోయిన వంతెనలు,ఇసుక మేటలు పెట్టిన పొలాలను, పరిశీలించిన కేంద్ర బృందం తో పాటు జిల్లా కలెక్టర్, ఆశిష్ సంగ్వాన్ తో పాటూ సంబంధిత శాఖ అధికారులు**

**సూర్య ఎల్లారెడ్డి**

కామారెడ్డి జిల్లాలో,బుధవారం,కేంద్ర బృందం పర్యటన. ఇటీవలే,సంభవించిన అధిక వర్షాల వలన జరిగిన నష్టాన్ని పరిశీలించేందుకు కేంద్ర అధికారుల బృందం సభ్యులు పీకే రాయ్ జాయింట్ సెక్రెటరీ హోమ్ అఫైర్స్ నేతృత్వంలో మహేష్ కుమార్ డిప్యూటీ డైరెక్టర్ ఎక్స్పెండిచర్స్ సెంట్రల్ ఫైనాన్స్ డిపార్ట్మెంట్, శ్రీనివాసు బైరి మినిస్ట్రీ ఆఫ్ జలశక్తి ,శశి వర్ధన్ రెడ్డి నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ ఆర్ సి ఎస్) ఇస్రో డిపార్ట్మెంట్ ఆఫ్ స్పేస్ హైదరాబాద్ లు బుధవారం బిక్నూర్ మండల కేంద్రానికి చేరుకోగా జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ కేంద్ర బృందానికి స్వాగతం పలికారు. ముందుగా బిక్నూర్ మండల కేంద్రంలోని దెబ్బతిన్న దాస్నమ్మకుంటను పరిశీలించి బిక్నూర్ టు అంతంపల్లి రోడ్డులో దెబ్బతిన్న పంచాయతీ రోడ్డు, అంతంపల్లి గ్రామంలో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. అనంతరం దెబ్బతిన్న





బిబిపేట్ ఆర్ అండ్ బి బ్రిడ్జి పరిశీలించారు. బిబిపేట్ నుండి బయలుదేరి కామారెడ్డి జిల్లా కేంద్రానికి చేరుకొని జీఆర్ కాలనీ వద్ద దెబ్బతిన్న బ్రిడ్జిని, అధిక వర్షాలతో దెబ్బతిన్న కామారెడ్డి ఫిల్టర్ బెడ్ పంప్ హౌస్ క్యాజ్ వే రోడ్డు ను పరిశీలించారు. తర్వాత వరద నష్టం పై కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ పరిశీలించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తిలకించారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జిల్లాలో భారీ స్థాయిలో ఆగస్టు 26, 27, 28 తేదీలలో 3 రోజులలోనే సంవత్స రంలో కురిసే సగటు వర్షపాతం 983.4 యం యం లో 40 శాతంతో 339.8 ఎం ఎం వర్షపాతం జిల్లా వ్యాప్తంగా కురవడం మూలంగా రహదారులు, వంతెనలు, పంటలు , ఇరిగేషన్ ట్యాంకులు, విద్యుత్ లైన్ లు, స్తంభాలు, ఇండ్లు దెబ్బతిన్నాయని వాటిని తాత్కాలిక అత్యవసరంగా పునరుద్ధరణ చేపట్టామని కేంద్ర బృందానికి వివరించారు.

అనంతరం అధిక వరదలతో కొట్టుకుపోయిన లింగంపేట్ మండలం లింగంపల్లి కుర్దు బ్రిడ్జిని, అధిక వర్షాలతో దెబ్బతిన్న ఎల్లారెడ్డి మండలంలోని అడవి లింగాల ఆర్ అండ్ బి బిడ్జిని. అధిక వర్షాలతో దెబ్బతిన్న ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని పెద్ద చెరువు కింద పంట పొలాలను పరిశీలించారు. అధిక వర్షాలతో దెబ్బతిన్న నాగిరెడ్డిపేట మండలం చినూర్వాడి గ్రామం వద్ద నేషనల్ హైవే 765 డి పక్కన వరి పంటను పరిశీలించారు. కేంద్ర బృందం పర్యటనలో చివరిగా అధిక వర్షాలతో దెబ్బతి నాగిరెడ్డిపేట మండలంలోని పోచారం డ్యామ్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్, ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, ఇరిగేషన్ సీఈ శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఈ మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి,ఎల్లారెడ్డి,మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్,తహసిల్దార్, ప్రేమ్ కుమార్,ఎల్లారెడ్డి డివిజన్ వ్యవసాయ శాఖ అధికారి సుధామాధురి, విద్యుత్ శాఖ,డివిజనల్ అధికారి,విజయ సారథి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఆర్డబ్ల్యూఎస్, అధికారులు, సందీప్ రెడ్డి, పిచ్చయ్య, వినోద్, డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణకు పటిష్ట ఏర్పాట్లు

**- రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా కామారెడ్డి జిల్లా జడ్పీటిసి, ఎంపిటిసి ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ఏర్పాట్లపై రాష్ట్ర ఎన్నికల అధికారిని రాణి కుముదిని హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమా వళి అమలు పకడ్బందీగా జరగాలని, ముందుగానే క్షేత్ర స్థాయిలో సమీక్షించుకోవాలని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి అధికారులు సిద్ధంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణలో సహకరించా లని, సెన్సిటివ్ ప్రదేశాలలో ఇబ్బందులు తలెత్తకు ండా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడతలో 14 జడ్పీటిసిలు, 136 ఎంపిటిసి స్థానాల నోటిఫికేషన్ సిద్ధంగా ఉన్నామ ని, ఇప్పటికే ఆర్వో, ఏఆర్వో లకు శిక్షణ పూర్తి చేసుకోవడం జరిగిందని, MCC బృందాలు అన్ని చురుగ్గా విధులు నిర్వహిస్తున్నాయని, గురువారం నోటిఫికేషన్ జారీ చేసి నామినేషన్ల స్వీకరణకు పకడ్బందీగా ఏర్పాటు చేసుకొని సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ మరియు జెడ్పీ సీఈఓ చందర్, డీఆర్వో సిహెచ్. మధుమోహన్, డిపిఓ మురళి, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేట మండల కేంద్రంలో వేడెక్కిన పంచాయతీ రాజకీయాలు

**- పంచాయతీ రాజకీయం సర్పంచ్, ఎంపీటీసీ స్థానాల కోసం హోరాహోరీ.. - సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల కోసం అన్ని పార్టీలు రంగంలోకి - రాజంపేట మండలంలో రాజకీయ వేడి**

**- ప్రజా మద్దతు కోసం కసరత్తులు.. - కాంగ్రెస్ ఉత్సాహంలో ముందడుగు - బీజేపీ, బీఆర్ఎస్ వ్యూహాలతో పోటీ తీవ్రం.. - రాజంపేట పంచాయతీ ఎన్నికలు ఉత్కంఠభరితం**

**-రాజంపేట ఎన్నికలు ఈసారి కీలకం - ప్రజాభిప్రాయమే నిర్ణయాత్మకం అవనుంది**

**సూర్య రాజంపేట**

రాజంపేట మండల కేంద్రం ప్రస్తుతం రాజకీయ చర్చలతో కిక్కిరిసిపోయింది. రాబోయే పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న క్రమంలో, సర్పంచ్ మరియు ఎంపీటీసీ స్థానాల కోసం వివిధ రాజకీయ పార్టీలు తమ వ్యూహాలను రూపొందించుకుంటున్నాయి. గ్రామస్థాయి నాయకత్వం, సామాజిక సమీకరణం, అభివృద్ధి పనులు, మరియు స్థానిక ప్రజాభిప్రా యాలపై ఆధారపడి ప్రతి పార్టీ తాము గెలవగల మార్గాలను పరిశీలిస్తోంది. మండల కేంద్రంగా ఉన్న రాజంపేట, రాజకీయంగా ఎప్పటినుంచి చురుకైన ప్రాంతం. ఇక్కడి ప్రతి ఎన్నికలో పార్టీలు గట్టి పోటీని ఎదుర్కొన్నాయి. సర్పంచ్ పదవి మాత్రమే కాదు, ఎంపీటీసీ స్థానాలు కూడా ప్రతిష్ఠాత్మకంగా మారాయి. గ్రామ పంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులు, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, హౌసింగ్ స్కీమ్‌లు, మరియు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు వంటి అంశాలపై ప్రజలు సున్నితంగా స్పందిస్తున్నారు.

**కాంగ్రెస్ శిబిరంలో చురుకైన చర్చలు**

రాజంపేటలో కాంగ్రెస్ పార్టీ పునరుత్తేజంతో ముందుకు సాగుతోంది. మండల స్థాయి అధ్యక్షులు స్థానిక స్థాయిలో సమన్వయం కృషి చేస్తున్నారు. పార్టీకి ప్రజాభిమానం పెరుగుతుండగా, గతంలో కాంగ్రెస్‌కు గట్టి మద్దతు ఉన్న ప్రాంతాలు తిరిగి పునరుద్ధరించడానికి కృషి జరుగుతోంది. ఇతర స్థానిక పెద్దలు సమన్వయ కృషి చేస్తున్నారు. గ్రామ పంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో సానుకూల వాతావరణం నెలకొనడం, పార్టీకి అదనపు బలం ఇస్తోంది.

**బీజేపీ వ్యూహాం గ్రామస్థాయి బలోపేతంపై దృష్టి**

బీజేపీ కూడా ఈ ఎన్నికలలో వెనుకంజ వేయకుండా ముందుకు దూసుకెళ్తోంది. ముఖ్యంగా కమలదళం కార్యకర్తలు గ్రామస్థాయిలో ప్రజల్లోకి వెళ్లి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాల వివరాలు తెలియజేస్తున్నారు. రాజంపేటలో బీజేపీ మండల నాయకులు రైతు, యువజన, మహిళా మోర్చా విభాగాలతో కలిసి ఎన్నికల కోసం ఏర్పాట్లు



మొదలుపెట్టారు.గ్రామాల్లో మోదీ ప్రభుత్వ సంక్షేమ పథకాలైన ఆయుష్మాన్ భారత్, ఉజ్వల గ్యాస్ యోజన, హరిత భారత్ మిషన్ వంటి కార్యక్రమాలను ప్రజలకు చాటి చెబుతూ మద్దతు సంపాదించే ప్రయత్నం చేస్తున్నారు.

**బీఆర్ఎస్ ఆశలు ఇంకా మిగిలే ఉన్నాయి**

రాజంపేట మండలంలో ఒకప్పుడు బీఆర్ఎస్ (మాజీ టీఆర్ఎస్) పార్టీ గట్టి పట్టును కలిగి ఉండేది. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఆవిర్భావం తర్వాత కొంత మాంద్యం కనిపించినా, పార్టీ స్థానిక స్థాయిలో తాము మళ్లీ బలపడతామని నమ్మకం వ్యక్తం చేస్తోంది. మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు తమ ప్రభావాన్ని చూపించడానికి ప్రయత్నిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో ఇంకా బీఆర్ఎస్‌కి ఉన్న సాంప్రదాయ ఓటు బ్యాంక్, ముఖ్యంగా కాపులు, ముదిరాజులు, బీసీ వర్గాల మద్దతు పార్టీకి కీలకంగా మారవచ్చు.

**ప్రజల అభిప్రాయం అభివృద్ధి ప్రధాన అజెండా కావాలి**

గ్రామ ప్రజలు మాత్రం ఈ సారి అభివృద్ధి ప్రధాన అజెండాగా ఉండాలని కోరుకుంటున్నారు. సర్పంచ్, ఎంపీటీసీ ఎవరైనా గెలిచినా, గ్రామంలో శుద్ధ నీరు, డ్రైనేజీ, విద్యుత్ సరఫరా, రోడ్ల దుస్థితి వంటి అంశాలను పరిష్కరిం చాలని ఆశిస్తున్నారు. గతంలో వాగ్దానాలు చేసి పనులు నిలిచిపోయాయని, ఈసారి ఆ పరిస్థితి పునరావృతం కాకూడదని ప్రజలు అంటున్నారు.

**మహిళల పాత్ర పెరుగుతోంది**

రాజంపేట మండల పంచాయతీ ఎన్నికల్లో మహిళా అభ్యర్థులు కూడా ఆసక్తి చూపుతున్నారు. పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం 50% రిజర్వేషన్ కారణంగా మహిళలకు అవకాశాలు ఎక్కువగా లభిస్తున్నాయి. గృహిణులు, స్వయం సహాయక సమూహ సభ్యులు, యువ మహిళా నాయకులు ఈ సారి రాజకీయ రంగంలో అడుగు పెట్టేందుకు సిద్ధమవుతున్నారు.

**యువత కూడా చురుకుగా**

మండలంలోని యువత రాజకీయ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటు న్నారు. సోషల్ మీడియా ద్వారా ప్రచారం, గ్రామస్థాయిలో సమావేశాల నిర్వహణ, అభ్యర్థుల పట్ల మద్దతు సేకరణలో వారు కీలక పాత్ర పోషిస్తున్నారు.

**అధికారుల పాత్రపై ఆశలు**

పోలింగ్ సమయంలో సక్రమ నిర్వహణ, పారదర్శక ఎన్నికలు జరగాలని ప్రజలు కోరుకుంటున్నారు. గత ఎన్నికల్లో ఎదురైన అక్రమాలు, ధన ప్రలోభాలు, ఓట్ల కొనుగోలు వంటి అంశాలు పునరావృతం కాకూడదని స్థానికులు స్పష్టం చేస్తున్నారు.రాజంపేట మండల కేంద్రం ఇప్పుడు ఎన్నికల హోరుతో మార్మోగుతోంది. ప్రతి పార్టీ తన బలాబలాలను అంచనా వేస్తూ వ్యూహాలను సిద్ధం చేస్తోంది. స్థానిక రాజకీయ సమీకరణాలు మారుతున్న క్రమంలో ప్రజల అభీష్టం ఏ వైపుకు మళ్లుతుందో చూడాలి. అయితే ఒక విషయం మాత్రం స్పష్టంగా ఉంది ం రాజంపేట పంచాయతీ ఎన్నికలు ఈసారి అత్యంత ఉత్కంఠభరితంగా, రాజకీయంగా ప్రాధాన్యతగలవిగా నిలవనున్నాయి.

## డాక్టరేట్ పట్టా అందుకున్న గూగులోత్ అంజనీ బాయి

**సూర్య నస్రుల్లాబాద్**

నసురుల్లాబాద్ మండలం అంకోల్ తండాకు చెందిన గూగులోత్ వసంత్ రావు,అంబికల కూతురు గూగులోత్ అంజనీబాయి డాక్టరేట్ పట్టా అందుకు న్నారు. హైదరాబాద్‌లోని కేంద్రీయ విశ్వ విద్యాలయంలో ఆమె పీహెచ్.డీ పూర్తి చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన పట్టాభిషేక కార్య క్రమంలో రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ,విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స లర్ బీజే రావు చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా స్వీకరించారు.తెలుగు విభాగంలో "సింగరేణి కథ సాహిత్యం, కార్మిక జీవన చిత్రణ" అనే అంశంపై పరిశోధన పూర్తి చేసినట్లు అంజనీ బాయి తెలిపా రు.ప్రస్తుతం ఆమె బాన్సువాడ మండలంలోని బోర్లం మైనారిటీ గురుకుల విద్యాలయంలో జూని యర్ లెక్చరర్‌గా విధులు నిర్వహి స్తున్నారు.ఈ విజయానికి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, సహచరులు, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.